క్లుప్తంగా

తల్లీ బిడ్డల కోసమే 'వైఎస్సార్ పోషణ'



వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ త్యాగరాజు

పుంగనూరు: తల్లీబిడ్డలు క్షేమంగా ఉండేందుకే బాలింతలకు, గర్భవతులకు వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు కౌన్సిలర్ పూలత్యాగరాజు అన్నారు. మంగళవారం కోనేటిపాళ్యెం అంగన్‌వాడీ కేంద్రంలో ఆయన కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపుతో తల్లీబిడ్డల శ్రేయస్సు కోరుతూ నాణ్యమైన పోషక పదార్థాల కిట్లను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, రాబోవు ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యదర్శి పూజిత, సిబ్బంది సునంద పాల్గొన్నారు.

రిజెక్ట్ ఎన్ఈపి సంతకాల సేకరణ

పుంగనూరు: కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ సేవ్ ఎడ్యుకేషన్–రిజెక్ట్ ఎన్ఈపి, సేవ్ ఇండియా–రిజెక్ట్ బీజేపీ నినాదంతో సంతకాల సేకరణ చేశారు. మంగళవారం పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఈపితో పాఠశాలలు విలీనం చేయడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించేంత వరకు ఆందోళన చేస్తామన్నారు.

క్రీడాసామగ్రి వితరణ



క్రీడాసామగ్రిని అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని బాలికల గురుకుల పాఠశాలకు మంగళవారం స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ రూ.15వేల విలువ చేసే క్రీడాసామగ్రిని ఉచితంగా ప్రిన్సిపల్ సునీతకు అందజేశారు. వాలీబాల్, షటిల్ కాక్స్, నెట్‌లను ఆయన వితరణ చేశారు. విద్యార్థినులు క్రీడల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, ముర్వత్ బాషా, కొండా మురళి, మునీశ్వర, ఆనంద, ఎస్వీ రమణ, సైపుల్లా, గోవిందరెడ్డి, కోదండ, రమేష్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొగిలికి ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

పలమనేరు: ఈనెల ఎనిమిదిన శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని అదనపు చార్జీలు లేకుండా తమిళనాడులోని గుడియాత్తం నుంచి మొగిలికి పది, పలమనేరు నుంచి మొగిలికి నాలుగు బస్సులను ఏర్పాటు చేసినట్టు పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ టీకే స్వామి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరు నుంచి మొగిలికి రూ.20, గుడియాత్తం నుంచి మొగిలికి రూ.70 చార్జీ అని, భక్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోటార్ సైకిల్ ఢీకొని వృద్ధురాలికి గాయాలు



ప్రమాదంలో గాయపడిన ముని వెంకటమ్మ

చౌడేపల్లె: గుర్తు తెలియని వాహనం ఢీకొనిఓ వృద్ధురాలికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం చౌడేపల్లె బస్టాండు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం.. బూరగపల్లెకు చెందిన మునివెంకటమ్మ (65) వారపు సంతకు వెళ్లి కూరగాయాలు కొనుగోలు చేసి బస్టాండుకు వచ్చి, అక్కడి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా గుర్తు తెలియని మోటార్ సైక్లిస్టు ఆమెను ఢీకొని ఆగకుండా వెళ్లిపోయాడు. ఈ ప్రమాదంలో ముని వెంకటమ్మ కుడి కాలు విరిగింది. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

5జి టెక్నాలజీపై వర్క్‌షాపు

గంగవరం: మండలంలోని మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 5–జి కమ్యూనికేషన్ టెక్నాలజీ అనే అంశంపై ఐదు రోజులు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు మంగళవారం తెలిపారు. ఈ వర్క్‌షాపులో ఈసీఈ విభాగం విద్యార్థులు 200మంది పాల్గొంటారని, వీరికి 5–జి టెక్నాలజీ, వివిధ అంశాలపై చెన్నైకు చెందిన డీఏడీబి ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పిస్తారని తెలియజేశారు.

భారీ మెజార్టీ సాధనే లక్ష్యం

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- పాళెంలో నూతన పార్కు, బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం



పులిచెర్ల: పాళెం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పులిచెర్ల(కల్లూరు): రాష్ట్రంలో 40రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయని, ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ భారీ మెజారిటీతో గెలిచి అధికారంలోకి రావడమే తమ లక్ష్యమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. మండలంలోని పాళెంలో మంగళవారం రూ.29లక్షల చుడా నిధులతో ఏర్పాటు చేసిన నూతన పార్కు, బ్యాడ్మింటన్ కోర్టును మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చారని, ఈ పథకాల వలన పార్టీలకతీతంగా లబ్ధి చేకూర్చారన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని మరోసారి తెలియజేయాలన్నారు. అలాగే ప్రతిపక్షాలు పనికట్టుకుని ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని సైతం సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తద్వారా మండలంలో గతంలో వచ్చిన మెజారిటీ కంటే రెండింతలు ఎక్కువ సాధించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రెడ్డివారిపల్లెకు చెందిన ఈశ్వరయ్యకు రూ.2.40లక్షలు, కొడిదపల్లెకు చెందిన చెల్లెమ్మకు రూ.2లక్షలు, ఇ.రామిరెడ్డిగారిపల్లెకు చెందిన రాజారెడ్డికిరూ.15వేలను అందజేశారు. కార్యక్రమంలో చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, ఎస్ఎస్ రెడ్డిప్రకాష్, ముర్వత్‌బాషా, నాగరాజప్రసాద్, రాయల్ మోహన్, ఆనంద, సైపుల్లా, మునీశ్వర, ఎంపీటీసీలు పోకల చంద్ర, రెడ్డి అహమ్మద్, మంజుల, సర్పంచులు రాణెమ్మ, షుకూర్, వాసు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న మంత్రి పెద్దిరెడ్డి

పార్కును ప్రారంభించిన మంత్రి

సదుం: స్థానిక పోలీస్ గ్రౌండ్స్‌లో చుడా నిధులు రూ.22 లక్షలతో ఏర్పాటు చేసిన పార్కును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ప్రజలు ఆహ్లాదంగా గడిపేందుకు పార్కు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచ్ ఉషారాణి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, రమేష్‌రెడ్డి, బాబురెడ్డి, పుట్రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నాం



కుంభార్లపల్లె పంచాయతీ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే

- ప్రజలను వంచించే వారిని నమ్మకండి
- ఎమ్మెల్యే వెంకటేగౌడ



సమావేశానికి హాజరైన ప్రజలు

వి.కోట: గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించింది..ఇది ఇలాగే కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని కుంభార్లపల్లె, జవునపల్లె పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి, చేతల్లో చూపించి, దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. అందుకే తాము ధైర్యంగా ప్రజలను ఓట్లు అడుగుతున్నామని, నమ్మకద్రోహులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లను అడుగుతారో చూడాలన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 600 హామీలతో ఊదరగొట్టి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలను అటకెక్కించిందని, ఇప్పుడు కూడా అదే తీరులో ప్రజలను వంచించేందుకు అబద్ధపు హామీలతో వస్తోందని మండిపడ్డారు.

ఒక్క పంచాయతీలోనే రూ.5.5 కోట్లతో అభివృద్ధి

కుంభార్లపల్లె పంచాయతీలోనే రూ.5.5 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ పంచాయతీలో అన్ని గ్రామాల్లోనూ సీసీరోడ్లు వేయడంతోపాటు మురుగు కాలువలు నిర్మించామని, బాలేంద్రపల్లె, కుంభార్లపల్లెలో తాగునీటి కోసం ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ముస్లింలు, హిందువులకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేశామని, పంచాయతీలో దాదాపు 90 మందికి జగనన్న గృహాలు మంజూరు చేశామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుంభార్లపల్లెలో ఈద్గాను మైనారిటీ నాయకులతో కలసి పరిశీలించారు.

ప్రజల మనిషిని.. ప్రజల్లోనే ఉంటా

తాను గెలిచినప్పటి నుంచి జవునిపల్లె పంచాయతీలో ఎన్నోసార్లు పర్యటించి, సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే చెప్పారు. గత పాలకులు ఇలా ఏనాడైనా కలిశారా? అని ప్రజలను ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్ రెడ్డి, తమీమ్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాలగురునాథ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీరాములు రెడ్డి, సర్పంచులు సుభాష్, భారతమ్మ, ఎంపీటీసీలు శివరంజని, మురుగేష్, నాయకులు సయ్యద్ షామీర్, కిషోర్, బాలాజి, సురేంద్రగౌడు, హయత్‌బాషా, కృష్ణమూర్తి, సుధాకర్‌రెడ్డి, మురళి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జవునపల్లెలో పలు ప్రారంభోత్సవాలు



జవునపల్లె పంచాయతీలో రోడ్లను, సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

తమ ప్రభుత్వ పాలనలో జవునపల్లె పంచాయతీలో ఊహించని స్థాయిలో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే చెప్పారు. తొలుత రూ.1.52కోట్లతో జవునపల్లెకు వేసిన రహదారిని, అలాగే జవునపల్లె నుంచి చెరువుముందరపల్లెకు రూ.1.73 కోట్లతో వేసిన రహదారిని ప్రారంభించడంతో పాటు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు.

ఆదరించమని ప్రజలను అడుగుదాం



ఏ.కొత్తకోటలో మేమూ సిద్ధం అంటూ నినదిస్తున్న నేతలు, గ్రామస్తులు

చౌడేపల్లె: గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించడమే ధ్యేయంగాపనిచేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని ఏ.కొత్తకోట, దుర్గసముద్రం, చారాల, శెట్టిపేట, పందిళ్లపల్లె, ఆమినిగుంట సచివాలయాల వద్ద ఆయా గ్రామ పంచాయతీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి, కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ లబ్ధి చేకూర్చిందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి అభివృద్ధి ఎంతగానో చేశారు కాబట్టే ప్రజలను ధైర్యంగా ఓట్లు అడగాలని, మరోసారి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని ప్రజలను కోరాలని సూచించారు. ఇదే విషయమై గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి కలవాలన్నారు. అనంతరం మేమూ సిద్ధం... మా ఊరు సిద్ధం... మా బూత్ సిద్ధం అంటూ అందరూ నినదించారు. సమావేశంలో మండల పార్టీ పరిశీలకులు నాగరాజరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, వైస్ ఎంపీపీలు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, జెసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచులు రిజ్వానా, సరస్వతి, విజయకుమారి, ఓబుల్‌రెడ్డి, సావిత్రమ్మ, పలువురు నేతలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



శాంతిపురం: మండలంలోని సొన్నేగానిపల్లె పంచాయతీ గుండిశెట్టిపల్లెకు చెందిన సుబ్బమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మరణించింది. ఆమె అంత్యక్రియలకు గాను మంగళవారం స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్సీ భరత్ రూ.10వేలను మృతురాలి అల్లుడు జానకిరాంకు అందజేశారు. కార్యక్రమంలో విజయకుమార్, ప్రభాకర్‌నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి, అశ్వత్‌బాబు, రామచంద్ర పాల్గొన్నారు.

ఈరోజు

వైఎస్సార్ సీపీ విస్తృత సమావేశాలు

చౌడేపల్లె: మండలంలో 13 గ్రామ పంచాయతీల్లోని ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, గృహసారథులతో బుధవారం ఉదయం 9 గంటల నుంచి విస్తృత సమావేశాలు నిర్వహించనున్నామని పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు తెలిపారు. పరికిదొన, గడ్డంవారిపల్లె, వెంగళపల్లె, కొండామర్రి, దిగువపల్లె, కాగతి, కాటిపేరి, లద్దిగం, పుదిపట్ల, చింతమాకులపల్లె, కొండయ్యగారిపల్లె, పెద్దయల్లకుంట్ల, చౌడేపల్లెలో సచివాలయాల్లో ఈ సమావేశాలు ఉంటాయని, ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి హాజరవుతారని చెప్పారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

పుంగనూరు: పట్టణ సమీపంలో మాదనపల్లెలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో 12వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త దక్షిణామూర్తి తెలిపారు. సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి పూజలు, హోమాలు చేస్తామని, అలాగే అన్న వితరణ చేసి, తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

422 మందికి వైద్య పరీక్షలు



గంగవరం: రక్తపోటు పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది



బైరెడ్డిపల్లె: రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు

గంగవరం: మండలంలోని కొత్తపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష–2 శిబిరానికి మంచి స్పందన లభించింది. శిబిరంలో మొత్తం 422 మందికి స్థానిక వైద్యాధికారులతో పాటు వైద్య నిపుణులు పరీక్షించారు. అవసరమైన వాళ్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇతర వ్యాధులతో బాధపడుతున్న 15మందిని పలమనేరు ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. మరో 11మందిని కళ్లద్దాలకు ఎంపిక చేశారు. పలువురికి మందుల కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, వైద్యాధికారి శ్రీనివాసులు, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు యుగంధర్, స్త్రీల వ్యాధి నిపుణులు ఆయేషా, వైద్యులు లహరి, నాయకులు చిట్టి, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

తీర్థంలో 312 మందికి..

బైరెడ్డిపల్లె: మండలంలోని తీర్థంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 శిబిరం నిర్వహించారు. మొత్తం 312 మంది రోగులకు రక్తపోటు, కంటి పరీక్షలు చేయడంతోపాటు గర్భవతులకు కూడా ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అరుణ్‌కుమార్, పద్మావతి, ప్రవీణ్ కుమార్, కిజియారాణి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కార్తిక్, సర్పంచ్ జ్యోతమ్మ, ఎంపీటీసీ రవీంద్రమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



ప్రజలతో మాట్లాడుతున్న దుర్గ

రామకుప్పం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ ప్రజలను కోరారు. రామకుప్పంలో మంగళవారం ఇంటింటికీ వెళ్లారు. మహిళలతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో సీఎం సముచిత స్థానం కల్పించారన్నారు. వైఎస్సార్ సీపీతోనే కుప్పం అభివృద్ధి చెందిందన్నారు. కుప్పం అభివృద్ధికి ఎమ్మెల్సీ భరత్ తనవంతు కృషి చేశారన్నారు. ఈసారి ఎన్నికల్లో కుప్పంలో వైఎస్సార్ సీపీని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్ మురళీకృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షుడు అప్పి, నేతలు తజీముల్ పాషా, తన్వీద్, శివశంకర్, జమీను ప్రసాద్, ఏజస్, గోపీకృష్ణ, వెంకటాచలపతి, అబ్దుల్, పెనువేలు సింహ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

చిత్తూరు అర్బన్: చిత్తూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పోలీసులు నిర్వహించిన దాడుల్లో పెద్ద మొత్తంలో కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం పెనుమూరు మండలం ఉగ్రాణంపల్లె దారిలో మద్యం ఉన్నట్టు ఎస్ఈబీ పోలీసులకు సమాచారం అందింది. మంగళవారం చిత్తూరు ఎస్ఈబీ అర్బన్ సీఐ విజయకుమార్ తన సిబ్బందితో వెళ్లి తనిఖీలు చేయగా.. భూమి లోపల ఏడు సంచుల్లో పాతిపెట్టిన 2,496 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చిత్తూరులోని స్టేషన్ వద్ద ఎస్ఈబీ ఏఎస్పీ సుబ్బరాజు మాట్లాడుతూ, మద్యం స్మగ్లింగ్‌లో ఉగ్రాణంపల్లెకు చెందిన కె.శివకోటికి కేసు నమోదుచేసి గాలిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నిందితుడిని అరెస్ట్ చేస్తామన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం



పోస్టర్లు విడుదల చేస్తున్న ప్రిన్సిపల్ శోభ

బైరెడ్డిపల్లె: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో 2024–2025 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీఆర్ఎస్ కమ్మనపల్లె ప్రిన్సిపల్ శోభ తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈనెలాఖరులోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కమ్మనపల్లె గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో 80 మందికి అవకాశం ఉందని, 6, 8 తరగతుల్లో ఉన్న ఖాళీలను బట్టి ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఏప్రిల్ 25న జిల్లా ప్రధాన కేంద్రంలో ఏపీఆర్ఎస్ క్యాట్ ప్రవేశ పరీక్షలు ఉంటాయన్నారు.

సమష్టి కృషితో విజయం సాధిద్దాం



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమష్టిగా కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డెప్ప పిలుపునిచ్చారు. మంగళవారం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు చౌడంపల్లె క్రాసులో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ, ఎంపీ మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి కలిగిన మేలును లబ్ధిదారులు, ప్రజలకు చాటిచెప్పాలన్నారు. కుప్పం ప్రజలు 35 ఏళ్లుగా చంద్రబాబుకు ఓట్లు వేసినా ఆయన స్థానిక ప్రజలకు ఏరోజూ అందుబాటులో లేరని చెప్పారు. కరోనా కాలంతో సహా ప్రజల కష్టాల్లో వైఎస్ఆర్‌సిపి శ్రేణులు, ప్రభుత్వం, వలంటీర్లు మాత్రమే అందుబాటులో ఉండి సేవలు అందించారన్నారు. ప్రజల్లో ఉన్న సానుకూలతను ఓట్లుగా మలిచేందుకు పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయిలో పనిచేయాలని కోరారు. సమావేశంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీలు పట్టాభి, సరస్వతి, నాయకులు విజయకుమార్, జగన్, సైపుల్లా, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి రూ.6.20లక్షల చెక్కు పంపిణీ

శాంతిపురం: అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందిన వ్యక్తికి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ 6,20,000లను మంజూరు చేసింది. వివరాలు..కెనమాకులపల్లె పంచాయతీ బోయనపల్లెకు చెందిన గోపాలకృష్ణ కాలేయ సంబంధిత వ్యాధి బారిన పడ్డాడు. కుటుంబ సభ్యులు అతడికి బెంగళూరులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించారు. చికిత్స కోసం ఎక్కు ఖర్చు కావడంతో ఆదుకోవాలని ఎమ్మెల్సీ భరత్ ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ 6.20 లక్షలను మంజూరు చేసింది. ఈ సొమ్ము చెక్కును మంగళవారం ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డెప్ప బాధితుడి భార్య సౌమ్యలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, స్థానిక ఎంపీటీసీ రాజప్ప, నాయకులు జగన్‌నాయుడు, పళణి, వెంకట్రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు చెక్కును అందజేస్తున్న ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్